
నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 13 మార్చి 2025 | పేజీలు 8

## రంగనాథునికి సింహ, చంద్రప్రభ వాహన సేవ

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానంలో బుధవారం ఉదయం సింహ వాహన అలంకరణలో మంగళ వాయిద్యాలతో శ్రీ స్వామివారి పేట ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. రాత్రి స్వామివారు చంద్రప్రభ వాహనంపై కొలువు తీరారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, దేవస్థాన సిబ్బంది, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.





# ‘యువత పోరు’ సక్సెస్

- పోటెత్తిన వైఎస్‌ఆర్‌సీపీ కార్యకర్తలు
- నెల్లూరు సిటీ నుంచి భారీగా హాజరు..
- వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు, యువత
- కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాగిన ‘యువత పోరు’ కార్యక్రమం యువత, విద్యార్థులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో విజయవంతంగా సాగింది. ముందుగా వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో పాటు నియోజకవర్గాల సమన్వయకర్తలు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి నెల్లూరు వీఆర్‌సీ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి అర్పించిన అనంతరం సుమారు 5 వేల మంది విద్యార్థులు, యువతతో కలెక్టరేట్ వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలన్న విద్యార్థులు, యువత నినాదాలతో..ర్యాలీ హోరెత్తింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ర్యాలీ కలెక్టరేట్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా అటు విద్యార్థులను, ఉద్యోగ కల్పన, నిరుద్యోగ భృతి చేపట్టకుండా ఇటు యువతను కూటమి ప్రభుత్వం మభ్యపెడుతుందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చక పోవడంతో ప్రజాగ్రహానికి గురైందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో వారు చదువులకు దూరం అవుతున్నారని మండిపడ్డారు. అటు ఉద్యోగ కల్పన ఏమైనా సాగుతుందా.. అని ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూడా చంద్రబాబు ప్రభుత్వం మొండిచేయి చూపిందని, ఇది ఒక దుర్మార్గపు పాలనగా అభివర్ణించారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో నాడు వైయస్ఆర్ ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకువచ్చారని తెలిపారు. వైయస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత

-మిగతా 2లో







### 24 గంటల్లోనే
## రైతులకు ధాన్యం డబ్బులు జమ




- ఎంత ధాన్యం అయినా కొనుగోలు చేస్తాం
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆనంద్

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లోనే నగదు జమచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. బుధవారం బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని రేబాల రైతుసేవా కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతాన్ని ఎలా నిర్ధారిస్తారో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో

-మిగతా 2లో

### అక్రమ రవాణా నుంచి
## మైనర్ బాలలకు విముక్తి




లోపల పేజీలో

### నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను
## వినియోగించవద్దు

కమిషనర్ సూర్యతేజ



2లో


## గ్రామ పంచాయితీ కార్యాలయము, నేలటూరు
ముత్తుకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్ఓసి నెం.03/2025 **టెండరు ప్రకటన** తేది 11.03.2025

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం, నేలటూరు గ్రామ పంచాయతీ ఏరియాలో 2025-26 సంవత్సరమునకు గాను తేది 01.04.2025 నుండి తేది 31.03.2026 వరకు గ్రామ పంచాయతీ నందు వివిధ సేవలు నిర్వహించుటకు దండోరా మూలముగా టెండరు దాఖలు చేయవలెనని తేది07.03.2025 న తెలియజేయడమైనది. సదరు సేవల మీద సిబ్బందిని పంపుటకు ఆసక్తి ఉన్న కాంట్రాక్టుకు గ్రామ పంచాయతీ నందు టెండర్ దాఖలు చేయవలెను. సదరు టెండరు తేది 21.03.2025 ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 03.00 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును మరియు అదే రోజు మధ్యాహ్నం 03.00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షం నందు సీల్డు టెండర్లు తెరువబడును. దాఖలు చేయువారు క్రింది తెలిపిన విధముగా నిర్ణీత ధరావత్తు పంచాయతీ కార్యాలయములో చెల్లించి తగు రశీదు పొంది, టెండరును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన నిబంధనలు మరియు వివరములు కార్యాలయ పని వేళలందు వచ్చి తెలుసుకొనవచ్చును. గ్రామ పంచాయతీకి సిబ్బందిని ప్రతి రోజు పంపవలెను. షరతులు వర్తించును. పై టెండర్లు ఆమోదం తెలుపుటకు తుది నిర్ణయం పంచాయతీ వారిది. టెండరు తేదిన ప్రభుత్వం వారు సెలవుగా ప్రకటించిన యెడల మరుసటి రోజు కార్యాలయం పని వేళలో స్వీకరించబడును.

షెడ్యూలు -1

| వ.నెం. | వివరములు | టెండరు ధరావత్తు రూ. |
|---|---|---|
| 1 | 2025-2026 ఆ.సం॥నకు ప్రజారోగ్య పారిశుధ్య సామాన్లు, బ్లీచింగ్, ఫినాయిల్ వగైరా దఫాలువారిగా సరఫరా చేయుటకు | 1000/- |
| 2 | 2025-2026 ఆ.సం॥నకు PWS స్కీం సామాన్లు దఫాలువారిగా సరఫరా చేయుటకు | 1000/- |
| 3 | 2025-2026 ఆ.సం॥నకు స్టేషనరీ దఫాలువారిగా సరఫరా చేయుటకు | 1000/- |
| 4 | 2025-2026 ఆ.సం॥నకు ఎల్ఈడి లైట్స్ విద్యుత్ దీపాలు విడిభాగాలు సరఫరా చేయుటకు | 1000/- |

షెడ్యూలు -2

| వ.నెం. | వివరములు | టెండరు ధరావత్తు రూ. |
|---|---|---|
| 1 | 2025-2026 ఆ.సం॥నకు PWS స్కీం పంప్ ఆపరేటర్లు 6 మందిని | 500/- |
| 2 | 2025-2026 ఆ.సం॥నకు వీధి దీపాములు మరమత్తులు చేయుటకు ఎలక్ట్రీషిటన్ 1 రిని | 500/- |
| 3 | 2025-2026 ఆ.సం॥నకు RO ప్లాంట్ ఆపరేటర్లు 2 రిని | 500/- |
| 4 | 2025-2026 ఆ.సం॥నకు శానిటేషన్ వర్కర్లు (స్వీపర్లు) 3 రిని | 500/- |

సం/- ఓ.లెనిన్,
పంచాయతి కార్యదర్శి, నేలటూరు గ్రామ పంచాయతి.

# 24 గంటల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు జమ

*(మొదటి పేజీ తరువాయి)*



మాట్లాడుతూ.. జిల్లాలో సుమారు 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఇప్పటి వరకు సుమారు 4 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులందరూ కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం విక్రయించి, సకాలంలో డబ్బులు పొందాలని సూచించారు. ధాన్యం డబ్బులను 24 నుంచి 48 గంటల్లోనే జమ చేస్తున్నట్లు చెప్పారు. ధాన్యం డబ్బులు 24 గంటల్లో జమ అయిన రైతులు ప్రభుత్వం వెంటనే డబ్బులు ఇస్తుందనే ప్రచారం ముమ్మరంగా చేపట్టి మిగిలిన రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎంపిడివో, తహ శీల్దారు, వ్యవసాయాధికారి ఒక బృందంగా, మండలాల ప్రత్యేకాధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టారని చెప్పా రు. దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకో కుండా కొనుగోలు కేంద్రాల్లోనే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించుకోవాలని అన్నదాతలకు పిలుపునిచ్చారు. రైతులు జిపిఎస్ కలిగిన ట్రాక్టర్ ఒక్కటే వుందని, సరిపడ లేనందున ధాన్యం రవాణాకు ఇబ్బంది గా వుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సరిపడ జీపీఎస్ ట్రాక్టర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ధాన్యం నిల్వ చేసుకునేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని గోడౌన్లను రైతులకు అందుబాటులో వుంచాలని డిసివో గుర్రప్పను ఆదేశించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డీఎం అర్జున్‌రావు, డిసిఓ గుర్రప్ప, ఎంపిడివో శ్రీహరి, మండల వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి, ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.

**తప్పులు లేకుండా రీసర్వే చేపట్టండి :**

బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని ఇస్కపాలెం పంచాయతీ పల్లాపల్లి గ్రామంలో రీసర్వే ప్రక్రియను కలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. పక్కాగా రైతుల భూములకు హద్దులు నిర్ధారించేందుకు రెవెన్యూ బృందాలు గ్రామాల్లో పనిచేస్తున్నాయని చెప్పారు. రీసర్వేలో ప్రభుత్వ భూముల వివరాలు, రైతుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ప్రధానం విస్తీర్ణం, రైతుల పేర్లు కచ్చితంగా నమోదు చేయాలన్నారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ రీ సర్వే సమాచారం మీకు అధికారులు చెప్పారా.. రీసర్వే విషయమై మీకు నోటీసులు ఇచ్చారా ? మీ సమక్షంలో భూమికి కొలతలు వేసి హద్దులు చూపించారా.. ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. రీసర్వే వివరాలను గ్రామసభ నిర్వహించి రైతులకు తెలియజేయాలని, ఏవైనా అభ్యంతరాలు వుంటే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సర్వే అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రీసర్వే రికార్డులను పక్కాగా నిర్వహించడం పట్ల సర్వే అధికారులను కలెక్టర్ అభినందించారు.

కలెక్టర్ వెంట జిల్లా సర్వేల్యాండ్‌రికార్డుల ఎడి వై నాగశేఖర్, డిఐ సత్యనారాయణ, తహశీల్దారు వెంకటేశ్వర్లు, సర్వేయర్ కిరణ్ ఉన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోండి : జొన్నవాడలో రైతులకు అవగాహన కల్పించిన కలెక్టర్**

బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో ధాన్యాన్ని మిల్లర్లకు విక్రయిస్తున్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. బుచ్చి నుంచి నెల్లూరు వెళుతూ మార్గమధ్యలో కారు ఆపి ధాన్యం విక్రయిస్తున్న రైతులతో కలెక్టర్ ముఖాముఖీగా మాట్లాడారు. ఎందుకు ధాన్యాన్ని నేరుగా రైసుమిల్లర్లకు విక్రయిస్తున్నారని, ఎంత ధరకు ధాన్యం విక్రయిస్తున్నారని అడిగారు. ఇందుకు రైతులు బదులిస్తూ ఈక్రాప్‌లో తమ పంట నమోదు కాలేదని, 17వేలకు ఇక్కడికే వచ్చి మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారని, శ్రమ తప్పుతుందని వారికే విక్రయిస్తున్నట్లు చెప్పారు.

ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వానికి విక్రయిస్తే 24 గంటల్లో డబ్బులు వస్తున్నాయని, మీరు కేవలం సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంప్రదిస్తే చాలని వారే షెడ్యూలు ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని చెప్పారు. గోతాలు, రవాణాఖర్చులు, లేబర్‌చార్జీలు కూడా ప్రభుత్వమే చెల్లించి, 24 నుంచి 48 గంటల్లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం డబ్బులు జమచేస్తున్నట్లు కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయించుకోకుండా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు.

## సందడిగా సాగిన వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైసీపీ నగర నియోజకవర్గ కార్యాలయంలో సిటీ ఇన్‌చార్జ్ అండ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం కోలాహలంగా సాగాయి. ఈ సందర్భంగా మహిళా నేతలు కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన నెల్లూరు నగర నియోజకవర్గంలో వైసీపీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఈ రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రి చేసుకునే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంతో శ్రమిస్తున్నాయని తెలిపారు.

## ఉప్పెనలా పోటెత్తిన వైసీపీ కార్యకర్తలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా యువత పోరు కు నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వేలాదిగా బుధవారం కలెక్టరేట్ వద్దకు విద్యార్థులు, యువత, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. సుమారు 2వేల మందికి పైగా విద్యార్థులు, యువత కార్యకర్తలతో నెల్లూరు సిటీ నియోజకవర్గం దద్దరిల్లింది. సిటీలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం అద్భుతంగా విజయవంతమైంది. ప్రత్యేకంగా నెల్లూరు సిటీ నుంచి భారీ సంఖ్యలో యువత విద్యార్థులు కార్యకర్తలు హాజరు కావడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ప్రజలు వైఎస్ఆర్సిపి కార్యక్రమానికి హాజరు కావడం అద్భుతం అన్నారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి పాలననే కొనసాగిస్తే రాబోయే రోజుల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని చెప్పడానికి ఈ యువత పోరు కార్యక్రమమే ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు.

# 'యువత పోరు' సక్సెస్

*(మొదటి పేజీ తరువాయి)*



ఆ పథకాన్ని మరింత మెరుగ్గా అమలు చేస్తూ విద్యార్థులకు పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్ ప్రవేశపెట్టారన్నారు. చంద్రబాబు గవర్నమెంట్‌లో పెండింగ్‌లో పెట్టిన 2 వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను కూడా జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత క్లియర్ చేయడం జరిగిందన్నారు. అయితే నేడు కూటమి సర్కార్ విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇప్పటివరకు విద్యార్థులకు సంబంధించి ఆరు క్వార్టర్స్ ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, ఇలా అయితే విద్యార్థుల చదువులు ఎలా సాగుతాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకా యిలు పెండింగ్‌లో ఉన్న కారణంగా కొన్ని చోట్ల కళాశాల వారు విద్యార్థులకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వ డం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో పేదవాడు ఉన్నత విద్యను ఏ విధంగా అభ్యసించగలడని, దీనికి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. అంతేకాకుండా నిరుద్యోగులకు ఇస్తామన్న 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి హామీ కేవలం ప్రకటనకే పరిమితమైందన్నారు. అధికారంలోకి వస్తే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ఇస్తామన్న చంద్రబాబు ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత కేవలం 16 వేల పోస్టులతో డీఎస్సీని ప్రకటిం చి 10 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు నోటి ఫికేషన్ విడుదల చేయకుండా జాప్యం చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2 లక్షల మంది వాలంటీర్ల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాకపోవడంతో వారంతా అభద్రతా భావనలో ఉన్నారన్నారు. తమ నాయకులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేస్తున్న అన్యాయాలపై గట్టి పోరాటం సాగిస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లాలోని ఇతర నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు సిటీ ఇంచార్జ్ అండ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు విద్యార్థులు.. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నియోజకవర్గాల సమన్వయ కర్తలు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, బుర్ర మధుసూదన్ యాదవ్, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మెరిగ మురళిధర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, నెల్లూరు జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ సునంద రెడ్డి, వైసీపీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగించవద్దు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిషేధిత సింగల్ యూస్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో వినియోగించవద్దని, ప్రత్యామ్నాయంగా జౌళి, నార, గుడ్డ సంచులను వాడాలని కమిషనర్ సూర్యతేజ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 50వ డివిజన్ పినాకిని పార్క్, రంగనాయకులపేట, ఉప్పరపాలెం తదితర ప్రాంతాల్లో కమిషనర్ బుధవారం పర్యటించారు. పినాకిని పార్కును పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ.. పార్కు నిర్వహణకు అదనపు సిబ్బందిని నియమించుకుని, ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్, హార్టికల్చర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆదివారం జరగనున్న రంగనాథస్వామి రథోత్సవాన్ని పురస్కరించుకొని మాడవీధులలో ఎలాంటి ఆక్రమణలు లేకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. దేవస్థానం పరిసర ప్రాంతాలలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఎలాంటి భంగం వాటిల్లకుండా అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టాలని, క్రమం తప్పకుండా వీధులను శుభ్రం చేయాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు రోడ్లపై ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రైన్ కాలువల ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న రాంపులను తొలగించి పూడికతీత పనులను చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు కాకుండా బహిరంగంగా డ్రైను కాలువల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని కమిషనర్ ఆదేశించారు. పర్యావరణ హితానికై 120 మైక్రాన్స్ కన్నా తక్కువ స్థాయికల సింగల్ యూస్ ప్లాస్టిక్ ఉత్పత్తులైన క్యారీ బ్యాగులు, గ్లాసులు, వాటర్ ప్యాకెట్లు, స్పూనులు తదితర ఉత్పత్తుల వినియోగంపై ప్రజలంతా అవగాహన పెంచుకొని ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలని కమిషనర్ సూచించారు. అనంతరం స్థానిక పాత మున్సిపల్ ఆఫీసు ప్రాంగణంలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించారు. క్యాంటీన్లో ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్‌మోహన్ రావు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టెంపాడులో భూ అక్రమ దారులని వెంటనే ఖాళీ చేయించాలి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రల ఐదవ రోజు పర్యటనలలో భాగంగా నెల్లూరు రూరల్ మండలంలోని మట్టెంపాడు, మొగళ్ళపాలెం గ్రామాలలో పర్యటించారు. మొదటగా రాచమల్లు రమేష్ దొంగ పట్టాలతో ఆక్రమించిన భూములను అనంతరం మొగళ్ళపాలెంలో షటిల్ బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్లు మాట్లాడుతూ.. రాచమల్లు రమేష్‌కి ఎలాంటి హక్కులు లేకపోయినా ఒకచోట 15 ఎకరాలను ఆక్రమించి మామిడి మొక్కలు నాటి అమ్మేశాడని మరోచోట ఊర్లోకి పోయే 20 అడుగుల వెడల్పు గల దారిని ఆక్రమించి గెస్ట్ హౌస్ నిర్మిస్తున్నాడని 20 ఎకరాలు చుట్టూ ఫెన్సింగ్ వేసినాడని, నెల్లూరు రూరల్ మండల రెవెన్యూ అధికారి 145 సెక్షన్ విధించినప్పటికీ పనులు జరుగుతూ ఉండడం దుర్మార్గమని కాబట్టి ఇక్కడ నుంచి ఇతనినివెం టనే ఖాళీ చేయించాలన్నారు. అదేవిధంగా మోగళ్లపాలెంలో శాప్ నిధులతో నిర్మించిన షటిల్ బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియాలు పూర్తయి ఉన్నాయని వీటిని క్రీడాకారుల ట్రైనింగ్ కోసం వెంటనే అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండలం కమిటీ సభ్యులు ఎంవి రమణ, గుంటి నాగరాజు, గుడి రవీంద్ర, శ్రీపతి దయాకర్ శ్రీపతి వెంకట శేషయ్య తాళ్లూరు రాజా, కవిలి సురేష్, గిరిబాబు గ్రామస్తులు గుంజి వెంకట్రాయలు, దాసరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్లు, క్రీడా వికాసం, ఎన్టీఆర్ భరోసాపై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే కాకర్ల



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అసెంబ్లీ లో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్లు క్రీడా వికాస కేంద్రం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లపై తమ వాణి వినిపించారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో జీరో ఓవర్‌లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రం నుండి సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఉన్న మా ఉదయగిరి ప్రాంతానికి గత 40 సంవత్సరాలుగా సరైన రహదారి లేదని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గాలను కలుపుతూ జిల్లా కేంద్రానికి వెళ్లే ఉదయగిరి టు నందవరం, నెల్లూరు పాలెం టు వింజమూరు, సంగం టు కలిగిరి రోడ్లను డబల్ రూట్‌గా విస్తరించి వేయాలని, రోడ్డు రవాణా శాఖ మంత్రిని సభాపతి ద్వారా కోరారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అక్టోబర్ నుండి ఆన్‌లైన్ లాగిన్ ఉందని, అంతకుముందు పింఛన్లకు కూడా లాగిన్ వచ్చేవిధంగా చూడాలని సభ దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా వెనకబడిన సీతారాంపురం మండలంలో క్రీడాకారుల అభ్యున్నతి కోసం క్రీడా వికాస కేంద్రం మంజూరు చేయడం జరిగిందని. ఒక కోటి 60లక్షలతో నిర్మించిన భవనాలు హైవే రోడ్డు విస్తీర్ణలో కూల్చివేయటం జరిగిందని, అందుచేత మరో కోటి 80లక్షలు మంజూరు చేయాలని మంత్రి కోరడం జరిగింది. ఎన్నడూ లేనివిధంగా అసెం బ్లీ సమావేశాలలో ఉదయగిరి వాణి వినిపిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని ప్రజలు మేధావుల సైతం అభినందిస్తున్నారు.

# మాదరాజు గూడూరు ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని మాదరాజు గూడూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ టి.వేణుగోపాల్ హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.శ్రీనివాసులు మండల వ్యవసాయ అధికారి ఎస్‌వి.నాగమోహన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వెంకటేశ్వర్లు, సుధాకర్ హాజరైనారు స్పెషలాఫీసర్ మాట్లాడుతూ.. రైతులు దళారుల మోసానికి బలి కావద్దని ధాన్యం కొనుగోలు కేంద్రంలో పుట్టికి 19720 రూపాయలు వస్తుందని 17శాతం కంటే నెమ్ము అధికంగా ఉన్నను ప్రతి ఒక్క పర్సెంట్కు ఎనిమిదిన్నర కేజీ పుట్టికి తీసుకొని కొనుగోలు చేస్తామని తెలియజేసినారు. నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో మీ అకౌంట్‌లో అమౌంట్ పడుతుందని తెలియజేశారు. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో, గ్రామ సహాయ వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.



# జమ్మలపాలెం నుడా లేఔట్ భూ సేకరణ పై సమీక్ష




**జలదంకి, మేజర్‌న్యూస్ :** జమ్మలపాలెం మెగా లేఔట్‌లో ఒక సర్వే నెంబర్కు సంబంధించి భూ సేకరణ జరగాల్సి ఉంది. ఇందులో భాగంగా బుధవారం కావలి ఆర్డిఓ వంశీకృష్ణ జలదంకి మండల తాసిల్దార్ కార్యాలయంలో రైతులు అధికారులతో సమావేశం నిర్వహించారు. అలాగే వివిధ కారణాలతో రైతులకు ఇవ్వాల్సిన పరిహారం కొంతమందికి ఇప్పటికీ ఇవ్వలేదని, కోర్టులకు వెళ్లడం, వారసులు ఎవరో తెలకపోవడంతో పెండింగ్లో ఉన్నాయని ఆర్డీవో తెలిపారు. వీటన్నింటిపై అర్జీదారులతో మాట్లాడారు. లీగల్ హైర్ సర్టిఫికెట్ కోర్టు ద్వారా తీసుకువస్తే పట్టాదారుల వారసులుగా గుర్తించి వారికి పరిహారం అందజేస్తామని అర్జీదారులకు ఆర్డిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రమీల, సీనియర్ అసిస్టెంట్ శ్రీజ, జమ్మలపాలెం మాజీ సర్పంచ్ నక్కా మాధవరావు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## 12, 13 డివిజన్లలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షణ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 12,13 డివిజన్లు చింతారెడ్డిపాలెం, యలమవారి దిన్నె ప్రాంతాలలో బుధవారం పర్యటించారు. డివిజన్ల పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ పనులతో పాటు డ్రైను కాలువల పీఎంఎక్స్20 ద్వారా పూడికతీత పనులను డాక్టర్ పర్యవేక్షించారు. స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 14న ముఖ్యమైన సమావేశం : కైలాసం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** 14/04/2025 శుక్రవారం ఉదయం 9.00 ఇందుకూరుపేట మండలంలోని బీజేపీ నాయకులు అందరూ బిజెపి కార్యాలయం (గెస్ట్ హౌస్)దగ్గరకు రావలెను అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కైలాసం శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆరోజు ప్రజా సమస్య ప్రతీ సోమవారం కార్యక్రమం కొన్ని రోజులు వాయిదా, మండలం లో మిగతా బూత్ కమిటీలు, క్రీయాశీలక సభ్యులను పెంచడం సంబందించి సమావేశంలో మాట్లా డడం జరుగుతుందన్నారు. కావున ఇందుకూరుపేట మండలంలోని బీజేపీ నాయకులు అందరూ రావాల్సిందిగా ఆయన కోరారు.

## 30 సంవత్సరాల నాటి స్మశాన స్థలాన్ని ఆక్రమిస్తున్నారు

● చర్య తీసుకోవాలంటూ తహసిల్దార్‌కి గ్రామస్తులు వినతి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పంటపాలెం గ్రామపంచాయతీ పరిధిలో హరిజనవాడ సమీపానమున్న 30 సంవత్సరాల నాటి స్మశాన స్థలాన్ని నడవల చెంగయ్య ఆక్రమిస్తున్నారని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పంటపాలెం గ్రామస్తులు తాసిల్దార్ శ్రీనివాసులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు ఆధ్వర్యంలో తహసిల్దార్‌ను కలిసి స్మశాన స్థలం ఆక్రమణ పై ఫిర్యాదు చేశారు. సర్వేనెంబర్ 113/3 లో ఈ స్థలం ఉందన్నారు. నడవల రమణమ్మ మనస్ఫూర్తిగా దశాబ్దాల క్రితం ఈ స్థలం ఇచ్చిందని ఇప్పుడు ఆక్రమణ చేయడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నించారు. పనులు చేస్తుండగా అడ్డుకున్నామని స్మశానాన్ని రక్షించాలని కోరారు. గ్రామస్తుల చెప్పిన మాట ప్రకారం తాసిల్దారు స్పందించారు. రికార్డు పరిశీలించి స్మశానాన్ని సంరక్షిస్తామన్నారు. అక్కడ పనులు చేయకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ నాయుడుకి సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్సీగా రెండోసారి నియమితులైన బీటీ నాయుడుని బుధవారం విజయవాడలోని తన అతిథిగృహంలో ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి, వాల్మీకి సాధికారిక కన్వీనర్ చల్లా ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపి సన్మానించి జ్ఞాపిక అందజేశారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమని, అందుకు ఉదాహరణ బీటీ నాయుడుకి రెండోసారి ఎమ్మెల్సీగా ఇవ్వడమేనన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం అభివృద్దే కాకర్ల ధ్యేయం : బొజ్జ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి పరితపించే ఏకైక నాయకుడు కాకర్ల సురేష్ అని టిఎన్టియుసి అధ్యక్షులు బొజ్జ శ్రీనివాసులు బుధవారంఒ ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం అసెంబ్లీలో జరిగిన జీరో అవర్లో కాకర్ల సురేష్ ప్రస్తావిస్తూ ఉదయగిరి నుంచి నందవరం వరకు రోడ్డు కలిగిరి నుంచి సంగం వరకు రోడ్డను అభివృద్ధి చేయాలన్నారు. రహదారులు సరిగా లేక నిత్యం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన అసెంబ్లీలో ప్రస్తావించారు. అనునిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతూ.. అసెంబ్లీలో తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గంలో ఉండే సమస్యలను లేవనెత్తుతూ వాటి సాధన కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ప్రజల నుంచి మద్దతురోజుకు రోజు పెరుగుతుందన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని ఉదయగిరిని పర్యాటక రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాబోవు రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గం సస్యశ్యామలం చేసేందుకు కాకర్ల సురేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అసెంబ్లీలో తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గంలో సమస్యలపై ప్రస్తావిస్తున్నారన్నారు. ఉదయగిరి అభివృద్ధి కాకర్ల తోనే సాధ్యం అన్నారు.

# కార్పొరేషన్ పరిధిలోని పార్కులను ఆధునీకరించాలి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జనతా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు నగర కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌ను, సూపర్ సూపరింటెండెంట్ ఇంజనీర్లను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో 64 పార్కులు ఉన్నాయని సహజంగా పార్కుల్లో వాకింగ్ ట్రాక్లు, యోగా సెంటర్లు, మినీ జిమ్ములు, స్విమ్మింగ్ పూల్స్, షటిల్ కోర్టులు, కబడ్డీ కోర్టులు వివిధ ఆటలకు సంబంధించిన గేమ్స్‌కు సంబంధించిన కోర్టులు చిన్నపిల్లలకు ఆట వస్తువులు వివిధ బొమ్మలు వృద్ధులకు సిమెంట్ బల్లలు, స్కేటింగ్ కోట్లు, కరాటే కోట్లు, మంచినీరు పచ్చని మొక్కలు విద్యుత్ సౌకర్యం టాయిలెట్స్ డ్రైనేజీ సిస్టం మొదలెనిగవి తప్పకుండా ఉండాలని కానీ కొన్ని పార్కులలో ఇవన్నీ నిరుపయోగంగా ఉన్న పరికరాలను జిమ్ములను తక్షణమే అభివృద్ధి పరచాలని వాకింగ్ ట్రాక్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా కొత్త కొత్త జాతుల మొక్కలను పెంచాలని ప్రైవేట్ వ్యక్తుల నుండి వారి ఆక్రమణల నుండి పార్కులను కాపాడాలని అధికారులు నిత్యం అన్ని పార్కులను విధిగా విజిట్ చేయాలని పార్కుల్లో ఆహ్లాదాన్ని అందాన్ని ఆక్సిజన్ని ఇచ్చే మొక్కలను ఎక్కువ సంఖ్యలో పెంచాలని కార్పొరేషన్ పరిధిలోని అన్ని పార్కులలో వ్యాపార సంస్థలు లాభాపేక్షతో చేసే కార్యక్రమాలకు విధిగా రుసుమును వసూలు చేయాలని అలాగే కార్పొరేషన్ పరిధిలోని అన్ని పార్కులలో వయామకారులకు, క్రీడాకారులకు, వాకర్స్కు వారి అసోసియేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేసుకునేందుకు పార్కుల్లో ఉచిత వసతిని ఏర్పాటు చేయాలని ఉచిత శిక్షణా తరగతులు ఉచిత పౌచ్ పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు మెడికల్ క్యాంపులు, ఇతర ఆరోగ్యకరమైన ఆరోగ్యానికి సంబంధించిన వ్యాయామానికి సంబంధించిన అవేర్నెస్ కార్యక్రమాలు జరుపుకునేందుకు అవకాశం ఇవ్వాలని ఎక్కడికక్కడ స్థానిక పార్కుల లోనే అనుమతులను మంజూరు చేయాలని జాతీయ పర్వదినాలు, జాతీయ నాయకుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహణకు సహితం ఉచిత అనుమతులు ఇవ్వాలని జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ తరఫున కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కాయల మధు, పులిచెర్ల ఉదయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు తిరకాల శివ గౌడ్, జిల్లా కార్యదర్శులు తణుకు మునిబాబు, పైడి చరణ్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చైతన్యయాత్రలు




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చైతన్యయాత్రలు నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ప్రాంతీయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. భూ సమస్యలతో ప్రజలు తహసీల్దారు కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నా పరిష్కారం కాలేదన్నారు. ఉదయగిరిలో 50 పడకల వైద్యశాల ఉన్నా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందడంలేదన్నారు. పెద్దిరెడ్డిపల్లి, సీతారాంసాగర్ జలాశయాలకు బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఉదయగిరిలో కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఏళ్ల తరబడి డిమాండ్ చేస్తున్నా కార్యరూపం దాల్చలేదన్నారు. ప్రభుత్వాలు మారినా ఉదయగిరి-బండగానిపల్లి మాట్రోడ్డు. ఉదయగిరి నందవరం రోడ్ల దుస్థితి మారడంలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొడె రమణయ్య, వెంకటేశ్వర్లు, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక హెచ్పి పెట్రోల్ బంక్‌కు ఆవరణలో బుధవారం వైసీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం నెల్లూరులో నిర్వహిస్తున్న యువత పోరు కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ గానుగపెంట ఓబులరెడ్డి, వైసీపీ నాయకులు అక్కి బాస్కర్రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, కల్లూరి రమణారెడ్డి, అక్కుల రెడ్డి, గడియాళ్ళ ఎస్థానీ, రాజమోహన్ రెడ్డి, గురవయ్యలు పాల్గొన్నారు.

### స్వై మార్షల్ ఆర్ట్స్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో..

## శ్రీ గాయత్రి విద్యార్థుల ప్రతిభ

- ఐదు గోల్డ్ మెడల్స్, ఐదు సిల్వర్ మెడల్స్ కైవసం
- హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని టౌన్ హాలులో బుధవారం స్వై మార్షల్ ఆర్ట్స్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పొదలకూరు శ్రీ గాయత్రి విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారని నిర్వాహకులు తెలిపారు. సబ్ జూనియర్స్, జూనియర్స్ విభాగాల్లో కలిపి మొత్తం పది అవార్డులు కైవసం చేసుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఐదు గోల్డ్ మెడల్స్, ఐదు సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి అభినందించారు. తమ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ నెంబర్ వన్ స్థానంలో వుండడం గర్వంగా వుందన్నారు. ఇంతటి సహకారం అందిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఏడుకొండలు, బాబు, ఉపాధ్యాయులు, స్వై మార్షల్ ఆర్ట్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు శిక్షణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రగతి జూనియర్ కళాశాలలో పోషణ భీ పఢాయి భీ కార్యక్రమంలో భాగంగా రెండోరోజైన బుధవారం కూడా అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిసోర్సపర్సన్లు సుబ్బరత్నమ్మ, రమణమ్మలు కార్యకర్తలకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారులకు పోషకాహారం లోపం లేకుండా చూడడంతోపాటు నాణ్యమైన పూర్వప్రాథమిక విద్యను అందించడమే శిక్షణా తరగతుల లక్ష్యమన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను కార్యకర్తలు కేంద్రాల్లో అమలు చేయాలన్నారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు.

# ఘనంగా వైసీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పంచాయతీ బస్టాండ్‌లో వైఎస్సార్సీపీ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వైసీపీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కోనం చిన్న బ్రాహ్మయ్య పొదలకూరు సచివాల కన్వీనర్ సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని, వైసీపీ కార్యకర్తలు, నాయకులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని 2029లో కచ్చితంగా వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో పొరపాటున తెలుగుదేశం పార్టీ గెలిచిందని, టిడిపి పార్టీకి ఓటు వేసిన ప్రజలు ఎందుకు ఓటు వేసామని బాధపడుతున్నారని, వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసారని, ముఖ్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటుచేసి డైరెక్ట్ గా లబ్ధిదారుల ఖాతాల్లో నగదును జమ చేసేవారని, పెన్షన్ల పెంపు, సచివాలయాలు, విద్యార్థులకు విద్యా దీవెన, విద్యా కానుక వంటి ఎన్నో కార్యక్రమాలను అందజేశారని గుర్తుచేసుకున్నారు. రాష్ట్రంలో ప్రజలంతా టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను గమనిస్తున్నారని 2029లో ప్రజలు తమ ఓటు రూపాన వారికి బుద్ధి చెప్తారని, కార్యకర్తలు నాయకులు ఎవరు అధైర్య పడద్దని, సర్వేపల్లి నియోజకవర్గం లో మన ప్రియతమ నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డేగపూడి సర్పంచ్ ఓబుల్‌రెడ్డి, ఎంపీటీసీలు కేతు రామిరెడ్డి, గుంటి శ్రీనివాసులు, గంగవరపు లక్ష్మీ కళ్యాణి, షాకిర బేగం, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అంగన్వాడీ వింగ్ కన్వీనర్ పులపుత్తూరు శకుంతలమ్మ, వైసీపీ వార్డు మెంబర్లు హరి, అంజాద్ నాయకులు గంగవరపు వేణు గోపాల్‌రెడ్డి, చిన్నపురెడ్డి, మయూరి నారాయణ, చాటగొట్ల నాయకులు, నలగర్ల పెంచలయ్య రెడ్డి,వీరువూరు నాయకులు దశకంటాద్రి శర్మ,దాడిబత్తిన భాస్కర్ రెడ్డి, ఎనమల శ్రీనివాసులురెడ్డి, యాతం పెంచలరెడ్డి పంజుల శంకరయ్య నారాయణ రెడ్డి, కాలం శెట్టి లోకేష్, కుడుముల రామకృష్ణ బాలకృష్ణ, ఆకాటి చంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో కమ్యూనిటీ ఆధారిత పునరావాసంపై ప్రత్యేక కార్యక్రమం




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్శిటీలోని మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (ఎంఎస్‌డబ్ల్యూ) విభాగం ఆధ్వర్యంలో 'కమ్యూనిటీ ఆధారిత పునరావాస విధానాలు' పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్‌అల్లం శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా, రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత విశిష్టఅతిథిగా హాజరయ్యారు. ముఖ్యంగా లగుమెన్ రోసారియో కాపులాంగ్ స్పీకర్‌గా ప్రసంగించారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య ఎస్.అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సమాజంలో పునరావాసం అవసరమైన సమూహాలకు సహాయపడే విధానాలు ఎంతో కీలకమైనవి. కమ్యూనిటీ ఆధారిత పునరావాసం ద్వారా బాధితులకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించవచ్చునని తెలిపారు. అదేవిధంగా ఎన్‌ఈపి 2020 సమాజ అభివృద్ధి సమాజ ఆధారిత విద్యా విధానం-విద్యార్థులను సామాజిక సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యం చేయడం. సమగ్ర విద్య-తర్కశక్తి, విశ్లేషణాత్మక ఆలోచన, మానవతావాదం పెంపొందించడం. సమాన విద్య అవకాశాలు-బడుగు, బలహీన వర్గాలకు, గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్య. నైపుణ్యాభివృద్ధి-ఉపాధి అవకాశాలు, వృత్తి విద్య ద్వారా యువత స్వయం ఉపాధి పొందేలా చేయడం. డిజిటల్ ఎడ్యుకేషన్-గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అందరికీ ఆన్‌లైన్ విద్యను చేరువ చేయడం. ఎన్‌ఈపి 2020 విద్యా విధానం సమాజానికి సహాయపడే బాధ్యతగల పౌరులను తయారు చేయడం, నైపుణ్యాలను పెంపొందించడం, సమాన అవకాశాలు కల్పించడం వంటి లక్ష్యాలతో రూపొందించబడింది. రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత మాట్లాడుతూ.. 'సామాజిక సేవ రంగంలో కమ్యూనిటీ ఆధారిత విధానాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. స్థానిక వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ, బాధితులకు స్థిరమైన జీవితాన్ని అందించేందుకు ఈ విధానాలు ఉపయుక్తంగా ఉంటాయి' అని పేర్కొన్నారు. లగుమెన్ రోసారియో కాపులాంగ్ తన ప్రసంగంలో, 'కమ్యూనిటీ ఆధారిత పునరావాసం విజయవంతం కావాలంటే, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలి. ప్రాప్యత, సహాయ కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి' అని వివరించారు. భారతదేశం-కెనడా మధ్య కమ్యూనిటీ ఆధారిత పునరావాస విధానాల్లో ముఖ్యమైన వ్యత్యాసాలు. ప్రభుత్వ మద్దతు-కెనడాలో ప్రభావశీలమైన సంక్షేమ ప్రణాళికలు అమలులో ఉంటాయి, అయితే భారతదేశంలో ఇంకా మెరుగుపరిచే అవసరం ఉంది. సామాజిక సదుపాయాలు-కెనడాలో కమ్యూనిటీ ఆధారిత శిక్షణ, ఉపాధి అవకాశాలు విస్తృతంగా అందుబాటులో ఉంటాయి, కానీ భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో ఇవి పరిమితంగా ఉంటాయి. కుటుంబ మద్దతు వ్యవస్థ-భారతదేశంలో కుటుంబ వ్యవస్థ పునరావాసంలో ప్రధాన పాత్ర పోషిస్తే, కెనడాలో ప్రభుత్వం, కమ్యూనిటీ సంస్థలు కీలకంగా ఉంటాయి. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (ఎంఎస్‌డబ్ల్యూ) విభాగ అధిపతి డాక్టర్ ఆర్.మధుమతి, డాక్టర్ ఆర్.ప్రభాకర్, విద్యార్థిని విద్యార్థులు, పరిశోధన విద్యార్థులు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనారు.

# సర్వేలు చేయించడంలో ఇబ్బందులు పడుతున్నాము..

▶ ఎంపీడీవోకి పంచాయతీ కార్యదర్శులు వినతి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గ్రామ సచివాలయాల నిర్వహణ చేస్తూ వివిధ సర్వేలు చేయించడంలో ఎదురవుతున్న ఇబ్బందులపై గ్రామ పంచాయతీల కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగమణిని కలిసి వివిధ అంశాలను వినతి పత్రంరూపంలో అందించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయాల్లో ప్రభుత్వపరమైన సేవలు ఏ విధంగా చేస్తున్నాము, సచివాలయం సిబ్బంది చేత వివిధ సర్వేలు పూర్తి చేయించడంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వివరించారు. ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విజయలక్ష్మి కుమార్తె హరిప్రియ వివాహ కార్యక్రమం బుధవారం జలదంకి మండలం జమ్మలపాలెం కె.వి.ఆర్ కన్వెన్షన్ కళ్యాణ మండపం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులు శాసనసభ శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర యాదవ్, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు వారితో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



**కావలి, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బుధవారం కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వైయస్సార్సీపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ వ్యవస్థాపక దినోత్సవం రోజున యువత పోరుబాట నిర్వహించడం శుభమని వారు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు రేపు దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలించగల శక్తి సామర్థ్యాలు ఉన్న యువతను ఎన్డీఏ ప్రభుత్వం మోసం చేసిందని వారు తెలిపారు.

## నిశ్చితార్థానికి హాజరైన మాలేపాటి, మన్నవ




**కావలి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని రామారావు మేనల్లుడు ఇరువురి సందీప్ నిస్తార్థ కార్యక్రమానికి బుధవారం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు, అలాగే సీనియర్ టీడీపీ నాయకులు మన్నవ రవిచంద్ర ఈ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు. అనంతరం కొద్దిసేపు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

## బ్రహ్మోత్సవాలలో ఆయుష్ శాఖ వైద్య సేవలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఆయుష్ శాఖ ఆయుర్వేద మందులను భక్తులకు ఉచితముగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిడి ఆయుష్ శాఖ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఎస్.కె హాలీ మౌలాలి, డాక్టర్ కే.కృష్ణయ్య, డాక్టర్ రాజనర్సింహ, డాక్టర్ శ్రీరేఖ సిబ్బంది సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూట అనే పదానికి వన్నెతెచ్చిన పవన్ కళ్యాణ్



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** డిప్యూటీ సీఎం అనే పదానికి జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ వన్నె తెచ్చారని జనసేన నాయకులు వల్లపుశెట్టి అవినాష్ కొనియాడారు. వరికుంటపాడు మండలం తోటల చెరువుపల్లి పంచాయతీలో బుధవారం జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం తోటల చెరువుపల్లి జనసేన నాయకులు వల్లపు శెట్టి అవినాష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు పఠాన్ రసూల్, ఉపాధ్యక్షులు యాదగిరి ప్రభాకర్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పఠాన్ రసూల్ మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను తీసుకున్న దగ్గర నుంచి గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోంది. ముఖ్యంగా రోడ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. గత సంవత్సరాల అనుభవంలో డిప్యూటీ సీఎంలుగా ఎవరున్నారో తనతోపాటు చాలామందికి తెలియని పరిస్థితి అని, ఈ రోజున దేశం మొత్తం ఏపీ డిప్యూటీ సీఎం గురించి చర్చిస్తు న్నారన్నారు. విశాఖ హుక్కు ఆంధ్రుడి హక్కు అని నినదించిన స్వరం ఈరోజు ప్రైవేటీకరణ కాకుండా విశాఖ ఉక్కు కర్మాగారంకు కోట్ల రూపాయలు విడుదల చేయించి జాతికే గర్వకారణంగా నిలిచింది. వారి ఆశయ సాధనకు పని చేస్తున్న జనసేన నాయకులు అందరూ కూడా జవాబు దారి కలిగి ఉన్నారని, ప్రజా సమస్యల పరిష్కార వారదులుగా పని పనిచేయాలని అన్నారు. మండలంలో జనసేన పార్టీని బలపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు రసూల్, ఉపాధ్యక్షులు యాదగిరి ప్రభాకర్ రావులను జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో ఘనంగా సరస్వతి పూజ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ఘనంగా సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు సరస్వతీ దేవి విగ్రహం వద్ద టెంకాయలు కొట్టి తమకు పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలా దీవించాలని కోరుకున్నారు. ఆపై ప్రత్యేక పూజలు చేశారు. అంతేకాకుండా విద్యార్థుల నృత్యాలు ప్రతి ఒక్కరిని అలరించాయి. ఆ తరువాత విద్యార్థులు గురువులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ కరాచలనం చేసి ఆలింగనం చేసుకున్నారు.

**విద్యా సామాగ్రి పంపిణీ :** మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని, విద్యార్థులకు పెసల శ్రీను భ్రాతృత్వంతో మాదు పూరు సుబ్బరాయుడు సహకారంతో 50 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 17వ తేదీ జరగబోయే 10వ తరగతి పరీక్షలలో ప్రతి విద్యార్థి ధైర్యంతో పరీక్షలు రాసి వందకు వందశాతం మార్కులు సాధించి. పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం మాదు పూరు సుబ్బరాయుడును పాఠశాల సిబ్బంది శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పద్మలత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని అందించేందుకు జగన్ రావాల్సిందే

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సంక్షేమం, అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు అందాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావాలన్న ఆలోచనతో ప్రజలు సిద్ధంగా ఉన్నారని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. మండల ఎంపీపీ సుగుణ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, మాజీ జెడ్పిటిసి ప్రసాదు, సర్పంచులుభక్తాని కనకయ్య, ఆలపాక శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి మాట్లాడారు. కార్యకర్తల కష్టంతోనే పార్టీ ఉందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు ఎంతో చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు సూరి, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# రూరల్ మండలంలో భారీగా తరలివచ్చిన కార్యకర్తలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా యువత పోరుకు నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత, పార్టీ కార్యకర్తలు భారీగా తరలిరావడం జరిగింది. నెల్లూరు జిల్లా నందు వై.యస్.ఆర్ సీపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం విఆర్‌సి సెంటర్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు జరిగిన యువత పోరు కార్యక్రమం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నెల్లూరు సిటీ కార్యాలయంలో సందడిగా సాగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైసీపీ నగర నియోజకవర్గ కార్యాలయంలో సిటీ ఇన్‌చార్జ్ అండ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం కోలాహలంగా సాగాయి. ఈ సందర్భంగా మహిళా నేతలు కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. అనంతరం నాయకులు కార్యకర్తలు అందరూ మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన నెల్లూరు నగర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుగు లేని శక్తిగా ఎదుగుతుందన్నారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఈ రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రి చేసుకొనే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంతో శ్రమిస్తున్నాయని తెలిపారు.

## టైలరింగ్ శిక్షణ కొరకు దరఖాస్తులు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కొరకు బీసీ-ఏ, బీసీ-బీ, బీసీ-సీ, బీసీ-డీ, బీసీ-ఈ కుటుంబాలకు చెందిన మహిళలకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా టైలరింగ్ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్య వయసు కలిగి తెల్ల రేషన్ కార్డు, ఆదాయ, కుల ధ్రువీకరణ, ఆధార్ కార్డు కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అర్హత కలిగి ఉండాలన్నారు. శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునేటప్పుడు 45 రోజులు- 8 గంటలు లేదా 60 రోజులు- 6 గంటలు లేదా 90 రోజులు-4గంటలు శిక్షణ కాలాన్ని ఎంపిక చేసుకొనవలెను. ఎంపిక చేయబడిన లబ్ధిదారులలో 75శాతం పైగా హాజరు కలిగి పూర్తిస్థాయి శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్, కుట్టు మిషన్ ఉచితంగా అందజేయబడుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన మర్రిపాడు మండలంలోని మహిళలు స్థానిక సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌ను సంప్రదించి దరఖాస్తు చేసుకొనవలసినదిగా పేర్కొన్నారు.

## నెల్లూరు రూరల్‌లో వైసీపీ ఆవిర్భావ వేడుకలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించి 15వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చింతా రెడ్డిపాలెం నందు వారి నివాసం నందు ఘనంగా పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పార్టీ బలోపేతమునకు కృషి చేసినపార్టీ నాయకులు, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా వైసీపీ ఆవిర్భావదినోత్సవం






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఆయన ఆదేశాలమేరకు వైఎస్‌ఆర్‌కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆపార్టీ నాయకులు అత్యంత ఘనంగా, కోలాహలంగా నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి మెంబర్, ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పార్టీపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భారీఎత్తున బాణాసంచా మోతలు, కేరింతలమధ్య కేక్‌ను డాక్టర్ ఆదిశేషయ్య, ప్రతాప్‌రెడ్డి తదితరులు కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా డాక్టర్ ఆదిశేషయ్య తదితరులు ప్రసంగించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణించిన సమయంలో రాష్ట్రాన్ని వెలుగుబాటలో నడపాలన్న లక్ష్యంగా ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2011 మార్చి12న వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌ను ప్రారంభించారన్నారు. పార్టీని అధికారంలోకి తెచ్చేంతవరకు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని, ప్రజాసమస్యల అధ్యయనం కోసం వేలాది కిలోమీటర్ల పాదయాత్ర చేశారని పేర్కొన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతిహామీని జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చారని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. నేటి ప్రభుత్వం అనేక హామీలు, సూపర్‌సిక్స్ పథకాలు ఎన్నికల సమయంలో ఇచ్చినా అమలుచేయడం లేదని, వాటిని ప్రజలకు అమలుచేసేలా తాము పోరాటాలు సాగిస్తామని స్పష్టం చేశారు. వైసిపి ప్రజలపక్షాన పోరాటాలు చేస్తుందన్నారు. నిరుద్యోగభృతి, ఫీజ్‌రీయంబర్స్ మెంట్‌ల కోసం యువత పోరు నిర్వహిస్తున్నామని, ప్రజల సమస్యలపై ఇంకా అనేక పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉండేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా పార్టీలో ఆవిర్భావం నుండి కొనసాగుతున్న నాయకులు, కార్యకర్తలు, ఇటీవల జిల్లా, నియోజకవర్గ స్థాయి పదవులకు ఎంపికైన వారిని నాగులపాటి ప్రతాప్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా బూత్‌కమిటీల అధ్యక్షుడు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్, జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్న లక్ష్మి, జిల్లా యాక్టివిస్ట్ కార్యదర్శులు పులిమి రమేష్‌రెడ్డి, సిహెచ్ శ్రీనివాసులు, మర్రిపాడు మండల వైసిపి కన్వీనర్ చెన్ను వెంకటేశ్వరరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, నియోజకవర్గస్థాయి వైసిపి వివిధ విభాగాల కన్వీనర్లు నందా ఓబులేశు, బొమ్మిరెడ్డి రవి కుమార్‌రెడ్డి, నందవరం ప్రసాద్, మాజీ ఎస్‌సిసెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అసమ్మతితో రగిలిపోతున్న కండలేరు ముంపు నిరుద్యోగులు

## అధికారుల నిర్లక్ష్యం కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు : మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కండలేరు ముంపు గ్రామాలకు ప్రభుత్వం ఇచ్చిన జీవోలు అమలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తమ జీవితాలు నాశనం అయిపోతున్నాయని. యువశక్తి ప్రభుత్వం వైపు ఎదురుచూస్తూ తమ బతుకులు నిర్వీరమైపోతున్నాయని ముంపు నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ పేర్కొన్నారు. తెలుగు గంగ కండలేరు జలాశయం నిర్మాణ సమయంలో తమ గ్రామాలు త్యాగం చేసిన ముంపు వాసులు అప్పుడుదేవుళ్ళు లాగా జీవోల ప్రకారం అర్హులైన వారికి ఉద్యోగం లేదా నష్టపరిహారం అడుగుతుంటే ఇప్పుడు భూతాలులాగా అధికారులకు కనిపిస్తున్నారని రమేష్ అన్నారు. దాచూరు, నెల్లేపల్లి, కొలప నాయుడుపల్లి, నెర్నూర్ గ్రామాలకు చెంన ముంపు అవార్డు దారులు 607 మంది ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ ఉన్నత న్యాయ స్థానాలను ఆశ్రయించనా.. సంబంధిత అధికారులు న్యాయస్థానాలకు కనీసం జవాబు (కౌంటర్) ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడం అధికారుల బాధ్యతా రాహిత్యాన్ని బహిర్గతం చేస్తుం. అధికారుల నిర్లక్ష్యం కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేదిలా ఉం. బ్రిటీష్ ప్రభుత్వం కాలం 1854 నుండి నీటిపారుదల రంగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు లస్కర్లు, మ్యాన్ మస్దూర్లు గేట్ ఆపరేటర్లు ఓవర్ సీర్స్ లాంటి శాశ్వత ఉద్యోగాలు 2010 వరకు ఉన్నాయి. వారి రిటైర్మెంట్ తర్వాత. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 800లకు పైగా ఆ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అధికారులు ముంపు వాసులకు ఉద్యోగాలు ఇవ్వరు.. జలవనూరుల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోరు ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా రాష్ట్రంలో వేల కోట్ల రూపాయలు విలువ చేసే ప్రాజెక్టులు. రిజర్వాయర్లు. కెనాల్స్ నిర్వీర్యంగా మారుతున్నాయి. అధికారుల తీరు మార్చుకొని జీవోల ప్రకారం ఉద్యోగము లేదా పరిహారం ఏదో ఒక నిర్ణయాన్ని తక్షణమే అమలు చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తుంది.

# నూతన కార్యాలయం ప్రారంభం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని వెంగల్ రావు నగర్‌లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలే పార్టీ సుబ్బానాయుడు నూతనంగా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభంకు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కమ్మ సేవా సమితి కమిటీ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి కాసేపు సరదాగా మాట్లాడుకున్నారు.



# నగరపాలక 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పన పూర్తి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పన ప్రక్రియను కమిషనర్ సూర్యతేజ నేతృత్వంలో పూర్తి చేశారు. ఈ మేరకు కమిషనర్ కార్యాలయంలో బుధవారం అన్ని విభాగాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అన్ని విభాగాల అన్ని విభాగాలకు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ బడ్జెట్ను రూపొందించామని తెలిపారు.

# టిడ్కో గృహసముదాయంకు నూతన బస్‌సర్వీస్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు-ముంబాయి రహదారిపై ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం సమీపంలో ఉన్న టిడ్కోగృహసము దాయంకు నూతనంగా బస్‌సౌకర్యం కల్పించామని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ కరిమున్నీసాబేగమ్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ఈ ఏర్పాటు గావించామన్నారు. ఉదయం 7.15 గంటలకు ఏఎస్‌పేట మండలం గుడిపాడులో బయలుదేరే తమ ఆర్టీసీ బస్సు 7.45గంటలకు టిడ్కో గృహసముదాయంకు వస్తుందని, అక్కడనుండి బయలుదేరి 8గంటలకు ఆత్మకూరుకు చేరుకుంటుంద న్నారు. సాయంత్రం 17.15 (5.15) గంటలకు ఆత్మకూరులో బయలుదేరే బస్సు టిడ్కోగృహసముదాయం వరకు వెళ్ళి అక్కడనుండి నెల్లూరుకు వెళుతుందని కరిమున్నీసాబేగమ్ పేర్కొన్నారు. టిడ్కో గృహసముదాయం వద్ద నివాసాలున్న ప్రజల సౌకర్యార్థం ఈ బస్సు సౌకర్యం కల్పించామని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్టీసీ ప్రయాణం సురక్షితమన్న అంశాన్ని గమనించి తమ బస్సు ద్వారా గమ్యస్థానం చేరుకోవాలని కరిమున్నీసాబేగమ్ కోరారు.

# అక్రమ రవాణా నుంచి మైనర్ బాలులకు విముక్తి




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ రైల్వే పోలీస్ (జీఆర్పీ), రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్), బీబీబీపీ, డీసీపీయూ నెల్లూరు వారి సౌజన్యంతో జిల్లాలో అక్రమ రవాణాకు గురైన 5 మంది ఒరిస్సా, జార్జండ్ రాష్ట్రాలకు చెందిన మైనర్ బాలులను అక్రమ రవాణా నుండి జిల్లా యంత్రాగం విముక్తి కలిగించిం. వివరాల్లోకి వెళితే.. ఒరిస్సాలోని రాయగడ్నుండి తాతానగర్ ట్రైన్‌లో నెల్లూరు మీదుగా చెన్నై, కేరళ వెళ్లే రైలులో 5 మంది బాలలు అక్రమరవాణాను గుర్తించి నెల్లూరు రైల్వేస్టేషన్‌లో నెల్లూరు ఆర్పీఎఫ్ సహకారంతో నెల్లూరు రైల్వేస్టేషన్‌లో రైలు నిలిపి పట్టుకున్నారు. జితేంద్ర శన్మాజి (15సం), మధన్ ముండా (16సం), అజిత్ ముండా (16సం), చాడి బొంద్ర (16సం) మణి మైజ్ (16 సం), గోద్రాలను వాళ్ళ స్వంత ప్రాంతాల నుండి రోజు కూ నిమిత్తం తీసుకొని కాటన్ మిల్లులో పనిలో పెట్టుకొని రోజుకు అన్నంతో పాటు 400 రూపాయల వేతనం చొప్పున మాట్లాడుకొని చెన్నైకి, కేరళ తీసుకొని వెళ్లి అక్కడ పని చేయించుకున్నారని, పనికి తీసుకొని వెళ్లే మధ్యవర్తులు విటులు అంకిత్ లాక్ర, గోపి సన్మేజ్ అని పిల్లలు తెలియజేశారు. పిల్లలు అక్కడకి వెళ్లి కాటన్ మిల్లులో దారాల పనులు చేస్తామని తెలియజేశారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం 5 మందికి కౌన్సిలింగ్ ఇచ్చి, జీఆర్పీ ఆర్పీఎఫ్ నెల్లూరు వారి సహకారంతో కేసు ఫైల్ చేసి 5 మందిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి విశ్వజనని ఓపెన్ షెల్టర్ హోమ్‌కు 5 మందిని చేర్పించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ మైనర్ బాలల తల్లిదండ్రులు ఆచూకీ తెలుసుకొని వారికి బాలలందరినీ అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఎస్.జయలక్ష్మి, ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్.సుశీలాదేవి, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్, జీఆర్పీ ఆర్పీఎఫ్ సిబ్బం, బీబీఏ సిబ్బంది శ్రీకాంత్, ఐసీపీఎస్ సిబ్బంది రత్నం, పావని, జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ప్రశ్నాపత్రాలను

# భద్రపరిచిన అధికారులు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో బుధవారం ఎస్ఎస్‌సి మార్చి 2025 ప్రశ్న పత్రాలను సైదాపురం పోలీస్ స్టేషన్ యందు సాయంత్రం 05:30 భద్రపరచడం జరిగిందని రూట్ ఆఫీసర్ సోమనాద్రి, శ్రీనివాసులు తెలిపారు. పరీక్షా కేంద్రాలు సైదాపురం, కలిచేడు, నిర్ధారించడం జరిగిందని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు 17/03/2025 నుండి ప్రారంభమై 31/03/2025 నాటికి పూర్తి అవుతాయని తెలిపారు. సైదాపురం డిపార్ట్మెంట్ చీఫ్ : సిహెచ్ పెంచలయ్య, డిపార్ట్మెంట్ ఆఫీసర్ సిద్దేశ్వరయ్య కలిచేడు పరీక్ష కేంద్రానికి డిపార్ట్మెంట్ చీఫ్ ఆఫీసర్ ఎం.రాదయ్య, డిపార్ట్మెంట్ ఆఫీసర్ జి.రవి తదితరులు ఉన్నారు.

# మహిళలకు రక్షణగా పటిష్టంగా చట్టాలను చేయాలి

- మహిళల ఆర్థిక ఎదుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- కలలకు రెక్కలు డాట్ కామ్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి
- బడ్జెట్ సమావేశంలో తమ వాణి వినిపించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మహిళల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో బుధవారం బడ్జెట్ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తమ వాణి వినిపించారు. మహిళలు అన్ని రంగాలలో రాణించేలా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని అందుకు నిదర్శనమే నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో దివంగత నేత నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. అయినప్పటికీ ప్రపంచ దేశాలతో చూస్తే మన దేశం మన రాష్ట్రం మహిళలకు రక్షణ కల్పించడంలో వెనుకబడిందని తెలిపారు. ఆమె తల్లిగా చెల్లిగా అక్కగా భార్యగా అందరినీ ఆదరిస్తూ కుటుంబాన్ని పోషిస్తూ సెలవు లేని జీవితాన్ని గడుపుతుందన్నారు. నేడు శక్తి యాప్ ద్వారా ప్రత్యేక రక్షణ కల్పించినప్పటికీ, ఆమె జీవితానికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతో మంది, పిల్లలు పుట్టిన తర్వాత భర్త వదిలేసి అభాగ్యులుగా మిగిలిపోతున్నారని, వారి పిల్లల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయన్నారు. అటువంటి వారికి ప్రభుత్వం పింఛన్ కల్పించి ఆదుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో కలలకు రెక్కలు డాట్ కామ్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని ఆ హామీని నెరవేర్చి ఆడపడుచులకు అండగా నిలవాలని కోరారు. మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించి సమాజంలో వారిని శక్తివంతులుగా తీర్చిదిద్దాలని సభాముఖంగా తెలియజేశారు. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ అసెంబ్లీలో మహిళలకు రక్షణ ఆర్థిక భరోసా ఉద్యోగ కల్పన గురించి మాట్లాడడం పట్ల మహిళా మణులు, మహిళా సంఘాలు, సీనియర్ సిటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** 17వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలలో నెల్లూరు నగరపాలక సంస్థ మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆకాంక్షించారు. కార్పొరేషన్ కార్యాలయం మేయర్ చాంబర్‌లో నగరపాలక సంస్థ మున్సిపల్ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న 1425 మంది

### విద్యార్థులకు స్టేషనరీ అందించిన మేయర్

విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన స్టేషనరీ సామాగ్రిని మేయర్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఏలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలను విజయవంతంగా ముగించాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా మున్సిపల్ హైస్కూళ్ల విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి నెల్లూరు నగరపాలక సంస్థకు మంచి పేరు తీసుకురావాలని మేయర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని 16 మున్సిపల్ హై స్కూళ్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్డు



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రమాదాలకు నిలయంగా పొట్టె పాలెం రోడ్డు మారింది. నగరంలోని పొదలకూరు రోడ్డు, పద్మావతి సెంటర్, నుంచి పొట్టే పాలెం రోడ్డు వరకు దుర్భరంగా మారింది. నగరంలోని పొదలకూరు రోడ్డు పనులు జరగకపోవడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఈ రోడ్డు వల్ల నిత్యం తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా బట్వాడి పాలెం నుంచి పొట్టే పాలెం రోడ్డు వరకు మట్టి, ఇసుక చేరి రోడ్డు దుర్భరంగా మారింది. నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలకు ఈ రోడ్ల వల్ల దుమ్ము, ధూళి తో తీవ్రవస్థలు పడుతున్నారు. తారు రోడ్డుగా ఉన్న పొదలకూరు రోడ్డు, పొట్టే పాలెం రోడ్డు అక్కడక్కడ మట్టి, ఇసుక చేరి దుర్భరంగా మారింది. ఒకచోట బీటీ రోడ్డు ఉండగా, మరోచోట మెటల్ రోడ్డు, మరోచోట దుమ్ము దూళి మట్టి ఇసుకతో నిండి రోడ్డు అధ్వానంగా మారింది. పొట్టే పాలెం రోడ్డులో ఇసుక వాహనాలు జోరు ఎక్కువయ్యి వీటివల్ల రోడ్లన్నీ దుర్భరంగా మారాయి. ఇష్టానుసారంగా నిత్యం ఇసుక ట్రాక్టర్లతో ఈ మార్గం రద్దీగా మారింది. ప్రతి ట్రాక్టర్ నుంచి కొంత ఇసుక రోడ్లపై పడుతూ రోడ్లు దుర్భరంగా మారుతున్నాయి. కనీసం రోడ్డు స్లీపింగ్ పనులు కూడా చేయకపోవడంతో వాహనదారులు ఈ రోడ్డు మార్గంలో ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. నగరం అన్ని విధాల అభివృద్ధి చెందుతూ స్మార్ట్ సిటీగా మారవలసి ఉండగా ఇలాంటి దుర్భరమైన రోడ్ల వల్ల ప్రజలకు శాపంగా మారాయి. నిత్యం రోడ్లపై దుమ్ము ధూళి, మట్టి, ఇసుక లేకుండా చేయవలసిన నగరపాలక సంస్థ శానిటరీ అధికారులు, శానిటేషన్ పనులు కొన్నిచోట్లకే పరిమితం కావడంతో నగరంలో ఇలాంటి రోడ్లు తయారవుతున్నాయి. కనీసం అధికారులు నగరంలో రోడ్లపై పర్యటించి పరిస్థితి పరిశీలిస్తే ప్రజలకు ఇలాంటి అవస్థలు ఉండకపోవచ్చు. నిత్యం దుమ్ము, దూళీ రోడ్లపైనే ఉండడంతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా అధికారులు ప్రజలకు అసౌకర్యం లేకుండా రోడ్డు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేను విజయవంతం చేయండి

▸▸ అదనపు కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే ను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో విజయవంతం చేయాలని అదనపు కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పారిశుద్ధ్య విభాగం అధికారులు సిబ్బందితో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినూత్నమైన ఆలోచనలతో ఫ్లోర్ పాయింట్ల వద్ద చెత్త వేయడాన్ని విజయవంతంగా అరికట్టిన పారిశుద్ధ్య మేస్త్రీలను అభినందించారు. నగరవ్యాప్తంగా బ్లాక్ స్పాట్లను గుర్తించి ఆయా ప్రాంతాలలో శుభ్రం చేసి రంగవల్లులు పూల కుండీలు ఉంచి తిరిగి అక్కడ చెత్త వేయకుండా పర్యవేక్షించాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో పొందుపరిచిన 10 ప్రశ్నలను ప్రజలకు వివరించి నగరంలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ గురించి వారి అభిప్రాయాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జలాశయాన్ని సందర్శించిన బోర్డు సభ్యులు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయాన్ని బుధవారం కృష్ణా జలాల నిర్వహణ బోర్డు కార్యదర్శి సభ్యులు డి.ఎం రాయపూర్ సందర్శించారు. కృష్ణా జలాల పరివాహక ప్రాంతాల్లోని జలాశయాల నీటి నిల్వ తీరు తెన్నులపై పరిశీలనలో భాగంగా ఆయన జలాశయానికి విచ్చేయడం జరిగింది. సోమశిల ప్రాజెక్టు అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. ప్రస్తుతం జలాశయంలో ఉన్న నీటి నిల్వ, ప్రాజెక్టుకు వచ్చి చేరుతున్న జల వనరులపై ఆరా తీశారు. చెన్నై త్రాగునీటికి ప్రాజెక్టు నుండి ఎస్కే ఎఫ్ఎఫ్‌సి కెనాల్ ద్వారా నీటిని తరలించే ఛానల్ ను పరిశీలించారు. సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరి కేశవ చౌదరితో పెన్నా నది పరివాహక ఆయకట్టు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో సోమశిల ఎస్ఈ బి.వెంకట రమణారెడ్డి, సోమశిల ప్రాజెక్టు ఈఈ దశరథ రామిరెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో విద్యా సామాగ్రి పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు బుధవారం విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో పబ్లిక్ పరీక్షల సందర్భంగా ప్యాడ్స్, పెన్సిల్స్, స్కేల్స్, రబ్బర్స్, పెన్స్, పౌచెస్ తదితర విద్యా సామగ్రిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వర్లు రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే, ప్రభుత్వ విద్యా పథకాల ద్వారా విద్యార్థులకు లభిస్తున్న ప్రయోజనాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని సూచించారు.

# వెంకటాచలంలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందల వెంకటశేషయ్య ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్వేపల్లి క్రాస్ రోడ్డు సెంటర్‌లో కేక్ కట్ చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మందల వెంకటశేషయ్య యాదవ్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన సీఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గుర్తింపు పొందారని కొనియాడారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో పథకాలన్నీ పారదర్శకంగా అమలు చేస్తే, చంద్రబాబు పాలనలో వాటిని వేరువేసే పనిలో ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ఐదేళ్ల పాలంలో సర్వేపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజవర్గంగా తీర్చి దిద్దిన ఘనత మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. కూటమి పాలనలో వైఎస్ఆర్సిపి నాయకులను, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధించడం తప్ప, అభివృద్ధి ఎక్కడ జరగటం లేదు. కూటమి ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు పెట్టిన లెక్కచేయకుండా మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకత్వంలో పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

## ఘనంగా సరస్వతి పూజా వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో బుధవారం సరస్వతి పూజా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఏటా వస్తున్న ఆనవాయితీలో భాగంగా విద్యార్థులు పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ లు సునీతా రెడ్డి,లక్ష్మీ దుర్గలు మాట్లాడుతూ.. విద్యార్థులు చదివినదంతా గుర్తుంచుకొని, దాన్ని పరీక్షల్లో ఉత్తమ ర్యాంకుల వైపు ప్రజెంట్ చేసేలా ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలన్నారు. పరీక్షలు సమీపించే కొద్దీ అనవసరపు భయాలకు లోను కావద్దని సూచించారు. పట్టణానికి చెందిన వెంకయ్య స్వామి ఆలయ అర్చకులు కృష్ణ స్వామి సరస్వతి పూజను జరిపించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు అందజేశారు. పాఠశాల చీఫ్ అడ్వైజర్ అన్నం సుబ్బారావు, డైరెక్టర్స్ ఎ చంద్రశేఖర్ యాదవ్, జీఎన్ రెడ్డి, డీన్ సి. హెచ్.కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ పాపయ్య, కృష్ణ, ఏఓజీవీఆర్, ఉపాధ్యాయులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ.. చదువుల తల్లి సరస్వతీదేవి కరుణా కటాక్షాలు విద్యార్థులపై ఉండాలని దీవించారు. పరీక్షల భయం పోవాలంటే విద్యార్థులు పక్కా ప్రణాళికతో సాధన చేయాలన్నారు. అలాగే మానసిక, శారీరకంగా దృఢంగా ఉంటేనే అప్పుడు విద్యార్థులు ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. అలాగే విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు బాగా రాసి, మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని జడ్పీ గార్ల్స్ హై స్కూల్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. స్థానిక గర్ల్స్ హై స్కూల్ నందు పదో తరగతి విద్యార్థులకు 90మందికి పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమర్తలూరు చెంచయ్య, పొట్టి సుధాకర్, రాజా సురేంద్ర, కృష్ణం రమణయ్య, పిన్నెల ప్రభాకర్, తన్నీరు సురేష్ బాబు, ఆకులూరు విజయా, ఆకులూరు హేమంత్, ఆకులూరు చంద్ర, కృష్ణం శ్రీనివాసులు, రాచపూటి వెంకట రమణ, కాకుమాని చంద్ర, పైడా కామేష్, చిట్లూరి సుబ్రహ్మణ్య స్వామి, ఉరిమి రమణయ్య, గుబ్బం దొరసానయ్య, నాగ సుజీవన్, గుబ్బం మీరామధు మరి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.